క్లుప్తంగా

ఐరిష్ విధానంతో దళారులకు చెక్



వేల్పుచర్లలోని కొనుగోలు కేంద్రంలో ఐరిష్ తీసుకుంటున్న నిర్వాహకుడు

అర్వపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దళారి వ్యవస్థను కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ సీజన్ నుంచి కొత్తగా ఐరిష్ (కనుపాప) విధానం తీసుకొచ్చారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని 19 కొనుగోలు కేంద్రాలకు ఐరిష్ సామగ్రి అందజేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తెచ్చిన రైతుల ఐరిష్ తీసుకుంటున్నారు. ఈ విధానంతో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. ఏపీఎం వలిశెట్టి మల్లేష్ అన్నికేంద్రాలకు తిరుగుతూ ఐరిష్ విధానంపై నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నారు. పారదర్శకంగా ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వం ఈ ఐరిష్ విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు.

రూ.20 వేల ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : సూర్యాపేటలోని మానసనగర్ వద్ద ఈ నెల 4న జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మృతిచెందిన జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయం ఉపాధ్యాయిని కలకోట్ల లావణ్య కుటుంబానికి మంగళవారం పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.మహేష్, జిల్లా కార్యదర్శి ఎం.రాము, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.యల్లయ్య, వి.సైదులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణ మండప నిర్మాణానికి విరాళం



చెక్కు అందజేస్తున్న జల్లా నాగేశ్వరరావు, మనిమాల దంపతులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా కల్యాణ మండప నిర్మాణానికి వరంగల్ పట్టణానికి చెందిన జల్లా నాగేశ్వరరావు, మనిమాల దంపతులు మంగళవారం రూ.1.11 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. తన తల్లిదండ్రులు జల్లా కేశవయ్య, చూడమ్మ జ్ఞాపకార్థంగా విరాళం అందజేసినట్లు దాత జల్లా నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ చైర్మన్ వెంకటరత్నం, సభ్యులు చెన్నూరు బాబు, కొండా వెంకన్న, గజ్జి అప్పారావు, మహేష్, దయాకర్ అభినందించారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

మోతె : ఉగాది పండుగ సందర్భంగా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో మంగళవారం గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గరిడేపల్లి : అభివృద్ధికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్‌లో చేరుతున్నారని పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం వారి సమక్షంలో గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, సైదులు, రాములు, సంతు, రవి, నగేష్, అనిల్, కోటయ్య, వెంకన్న, చంద్రయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఘనంగా ఉగాది వేడుకలు



సూర్యాపేటలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



భానుపురి : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, తదితరులు



ఆత్మకూరులో పంచాంగ శ్రవణం..



భానుపురి : ఉగాది పచ్చడిని తయారు చేస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



తుంగతుర్తిలో పంచాంగ శ్రవణం..



అర్వపల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్యాపేట : ఉగాది పర్వదినాన్ని సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో శుభాలు కలగాలని కోరుతూ ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చడను తయారుచేసుకొని స్వీకరించారు. సాయంకాలం వేళ గ్రామాల్లోని దేవాలయాల వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించారు.

భానుపురి : శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా సూర్యాపేటలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. అర్చకుడు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శ్రీసంతోషి మాత అమ్మవారికి పూజలు చేశారు. వేడుకల్లో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీసభ్యులు మల్లికార్జున్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కుటుంబ సమేతంగా ఉగాది పచ్చడిని తయారు చేసి నాయకులకు పంపిణీ చేశారు.

వేదాంత భజన మందిరంలో..

పట్టణంలోని శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీసీతారామ కల్యాణ సహిత వసంత నవరాత్రోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రమూర్తి శంకర మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వర రావు, నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు కాటూరి రామాచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఉగాది సందర్భంగా అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలు, తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంతో పాటు పలు ఆలయాల్లో మంగళవారం పూజలు చేశారు.



నూతనకల్ : మిర్యాలలో పంచాగ శ్రవణం..



నాగారం : మాచిరెడ్డిపల్లిలో..



అర్వపల్లిలో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న అర్చకుడు



నాగారంలో పంచాంగ శ్రవణం..



అర్వపల్లి : పర్సాయపల్లిలోని జంగమేశ్వరస్వామి దేవాలయంలో..



భానుపురి : సంతోషిమాత ఆలయంలో పంచాంగ శ్రవణం..



తిరుమలగిరిలో..



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో..



పెన్‌పహాడ్ : అనాజిపురంలో..

కొనుగోలు కేంద్రం ప్రారంభం



అనంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భాస్కర్, జితేందర్, దాచేపల్లి వెంకన్న, తిరుమని యాదగిరి, నర్సయ్య, వెంకన్న, సాయిలు, యాదగిరి, అంజయ్య పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన



విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

తిరుమలగిరి : శ్రీ సీతారాముల నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, సామ ఆంజనేయులు, రాపాక సోమేష్, పాలెపు చంద్రశేఖర్, తునికిపాటి రాంబాబు, దారం వెంకన్న, గజ్జెల శేఖర్, ఈశ్వరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలోని ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్య సూక్త పారా యణం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచాగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్ల : దిర్శించర్ల గ్రామంలోని 33/11కేవీ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే సబ్‌స్టేషన్లలో బుధవారం మరమ్మతులు చేపడుతున్నందున ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని హుజూర్‌నగర్ ఏడీఈ సక్రు నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల్లోని దిర్శించర్ల, పెంచికల్‌దిన్నె, కల్లూరు, పాలకీడు, అలింగాపురం, గడ్డిపల్లి, కల్మలచెరువు, గానుగుబండ సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అగ్నికి ఆహుతవుతున్న హరితహారం చెట్లు



దొండపాడు శివారులో రహదారి పొడవునా కాలుతున్న హరితహారం చెట్లు

హుజూర్‌నగర్ : పర్యావరణ సమతుల్యతను కాపాడటం, పచ్చదనం పెంచడం కోసం గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా మారాయి. నీడను పంచే ప్రస్తుత సమయంతో కొందరు చేస్తున్న పనులకు అవి అగ్నికి ఆహుతవుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామ శివారులో హరితహారం చెట్లకు కొందరు అగ్గి పెట్టడంతో అవి బుగ్గిగా మారుతున్నాయి. కొందరు కావాలనే చెట్లను తగలబెడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్లను కాల్చడంతో దట్టంగా వస్తున్న పొగ కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్లను కాల్చడం, నరకడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవి కాలంలో ఎండలు మండుతుండడం, భూగర్భజలాలు అడుగంటుతుండడంతో చెట్లను కాపాడాల్సింది పోయి ఉన్న చెట్లకు నిప్పు పెట్టడమనేది సహించరాని విషయం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చెట్లకు నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బాధ్యతల స్వీకరణ

చిలుకూరు : కొత్త చిలుకూరులోని రామాలయం నూతన చైర్మన్‌గా పొందూరి రమేష్ మంగళవారం ఆలయ ఆవరణలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయనను పలువురు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచలోహ అలంకార వస్తువుల బహూకరణ

హుజూర్‌నగర్ : మండల పరిధిలోని శ్రీపడిగరాయి గుట్ట స్వయంభు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి పట్టణానికి చెందిన నాగారపు రమేష్, నర్మద దంపతులు, వారి కుమార్తె డాక్టర్ మౌళిక, కుమారుడు ఠాగూర్‌లు రూ.లక్ష విలువ గల పంచలోహాలతో చేసిన కిరీటాలు, అభయ హస్తాలు, వక్షస్థలము, పాదాలు, సప్తముఖ నాగేంద్రుడికి పడగను మంగళవారం బహూకరించారు. ఆలయంలో స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పాలకవర్గం వారిని శాలువాలతో సన్మానించారు. ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహమూర్తి, పాలకవర్గ సభ్యులు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, జి. వెంకటరెడ్డి, పి. వెంకటేశ్వరరావు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు



వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో రహదారి పక్కన చెత్తను కాల్చివేస్తున్న పంచాయతీ సిబ్బంది

- రోడ్ల వెంబడే చెత్తా చెదారం కాల్చివేత
- తడి, పొడి చెత్త వేరుచేయడంలో జీపీ సిబ్బంది నిర్లక్ష్యం

చివ్వెంల : గ్రామాల పరిశుభ్రతతోపాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే ప్రభుత్వం లక్ష్యం నీరుగారుతుంది. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో సెగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేసింది. చివ్వెంల మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో వీటి నిర్మాణం చేపట్టారు. ఒక్కో సెగ్రిగేషన్ షెడ్డును రూ.2.50 లక్షలతో నిర్మించారు. సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించిన సమయంలో వాటి ఫలితాలు బాగానే కనిపించాయి. తరువాత వాటి నిర్వహణ లేకపోవడంతో అధ్వానంగా మారాయి.

ఎక్కడపడితే అక్కడ చెత్త..

గ్రామాల్లో ఉదయం ఇంటింటికీ వెళ్లి ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్లకు తరలించాలి. కానీ అలా చేయకుండా కొన్ని గ్రామ పంచాయతీల్లో చెత్తను ఎక్కడ పడితే అక్కడ పాడేస్తున్నారు. పంచాయతీ కార్మికులు తడి పొడి చెత్తను వేరు చేయడంలో విఫలం అవుతున్నారు. సేకరించిన వ్యర్థాలను కాల్చివేస్తూ గ్రామపంచాయతీల ఆదాయానికి అడ్డు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు సైతం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

నిర్వహణ లోపం..

సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణను పంచాయతీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ఉపాధిహామీ నిధులతో నిర్మాణాలు పూర్తి చేసిన బాధ్యులు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారు. దీంతో వాటి నిర్వహణను గాలికి వదిలివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తడి పొడి చెత్తను వేరు చేసి, సేంద్రియ ఎరువులు తయారు చేసేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేసే విషయంలో అవగాహన కల్పించాం. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెడుతున్నారు. త్వరలో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తాం. తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువులు తయారు చేసేలా చూస్తాం.

– సీహెచ్. సంతోష్ కుమార్, ఎంపీడీఓ

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



తిరుమలగిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్



భానుపురి : మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి



వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం రాత్రి తిరుమలగిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. మైనార్టీలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, కౌన్సిలర్లు భాస్కర్, బత్తుల శ్రీను, ప్రియలతా రాము గౌడ్, సంకెపల్లి కొండల్‌రెడ్డి, ఎల్సోజు నరేష్, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, ఎండీ.హఫీజ్, రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని మతాలకు గౌరవం

భానుపురి : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని మతాలకు గౌరవం ఉంటుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అరాఫత్ మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : రంజాన్ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు వేములపల్లి వాసుదేవరావు ముస్లింలకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ మునీర్ ఖాన్, షేక్ బాలే సైదా, షేక్ సర్దార్, ఎండీ ఖదీర్ ఆఫ్ ఖాన్, సయ్యద్, అప్సర్, నాయకులు వీరబోయిన సైదులు యాదవ్, యల్కపల్లి సైదులు, వీరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



హుజూర్‌నగర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ చరమంద రాజు

చిలుకూరు : పాత చిలుకూరు హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ గరిణె శేషగిరిరావు, పీఏసీఎస్ డైరక్టర్ బెల్లంకొండ సైదులు, బీజేపీ నాయకుడు ఓరుగంటి కిట్టు ప్రారంభించారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో అపరంజి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిగ పంపిణీని మంగళవారం సీఐ చరమంద రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.